# మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

కల్వకుర్తి, నవంబర్ 8: అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీకి రెండు కళ్లని బీఆర్ఎస్ అభ్యర్థి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లికి చెందిన వందమంది, వెంకటాపూర్ గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనునిత్యం రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ సంక్షేమం కోసం పాటు పడుతున్నారన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో అభివృద్ధిలో తెలంగాణ రూపురేఖలే మారిపోయాయన్నారు. ఆ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు, ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో అందరూ కలిసికట్టుగా బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, యాదయ్య, నరేందర్ , శంర్‌నాయక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.


గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


కల్వకుర్తి మండలం వేపూర్ లో బీఆర్ఎస్‌లో చేరిన ఇతర పార్టీల కార్యకర్తలు

## బీఆర్ఎస్ అభ్యర్థికి ధరావతు

బీఆర్ఎస్ అభ్యర్థిగా కల్వకుర్తి అసెంబ్లీ బరిలో ఉన్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఎన్నికల ధరావతు(డిపాజిట్)ను బుధవారం కల్వకుర్తి గ్రామ పంచాయతీ రైతు, ఉపసర్పంచ్ రాంరెడ్డి, రూ.10వేలు అందజేశారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ తన ప్రధాన వృత్తి వ్యవసాయమని, సాగుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, చేయూతకు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. తాను రైతు ప్రభుత్వాన్ని కోరుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో పసుల రంగారెడ్డి, ఎడ్మ వెంకట్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

కల్వకుర్తి రూరల్, నవంబర్8: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధిసాధ్యమని రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి మండలవైస్ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపుకు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బన్నె శ్రీను, బీముడు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, నవంబర్ 8: కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆదమోని దేవమ్మ కుటుంబాన్ని బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. దేవమ్మ అనారోగ్యానికి గురై మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్యం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, మనోహర్‌రెడ్డి, శ్రీను, బావండ్ల మధు రుక్కయ్య, వెంకటేశ్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ర్యాలీ


వెల్దండ 6వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, నవంబర్ 8: మండల కేంద్రంలోని 6 వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బుధవారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ..గ్రామంలో ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ ప్రచార కర పత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ నిరంజన్, ఉప సర్పంచ్ నిరంజన్, యాదగిరి, ఆనంద్,శంకర్, ప్రబాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాల్‌రాజ్, చంద్రశేఖర్, వెంకటయ్య, జంగాచారి, ప్రసాద్, శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో పూజలు

కడ్తాల్, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందాలని గిరిజన మహిళలు లక్ష్మీనర్సింహస్వామి వారిని వేడుకున్నారు. కడ్తాల్ మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలోని పోచమ్మగడ్డ తండా మహిళలు, బుధవారం యాదగిరిగుట్టలో పూజలుచేశారు. వారిలో శారద, లక్ష్మీ, శాంతి, ప్రమీల, సోనా, అనిత, బుజ్జి, లాలీ, సక్రి, కవిత, విజయ, సరిత ఉన్నారు.

## అధిక ధర వసూలు చేస్తే చర్యలు

ఆమనగల్లు, నవంబర్ 8: వంట గ్యాస్ సిలిండర్‌పై ఏజెన్సీలు అధిక ధర వసూలు చేస్తే చర్యలు తప్పవని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్ స్పష్టం చేశారు. ఆమనగల్లులోని హెచ్‌పీ లక్ష్మీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. వినియోగదారులకు గడువులోగా సిలిండర్ అందించాలని సూచించారు.

# జైపాల్‌యాదవ్ గెలుపు నల్లేరుమీద నడకే..

వెల్దండ, నవంబర్ 8: కల్వకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకే అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జీ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. బుధవారం వెల్దండలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ వెంకటయ్య ఏర్పాటు చేసిన హోటల్‌ను వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కల్వకుర్తి ప్రజలు బీఆర్ఎస్ కు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో సారి సీఎం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్,బీజేపీ లు ముల్లె ,మూటలు సర్ధుకోక తప్పదన్నారు. కల్వకుర్తిలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని, జైపాల్‌యాదవ్ గెలుపును ఎవ్వరూ అపలేరన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జాహంగీర్, దేవేందర్, వెంకట్‌ముదిరాజు, శ్రీశైలం , శ్రీను,ప్రసాద్, బాలకృష్ణ, బాల్‌రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజు ఉన్నారు.


వెల్దండలో మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల వెంకటేశ్

## కాంగ్రెస్ హామీలను నమ్మితే ఆగమే


గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్, నవంబర్ 8: కాంగ్రెస్ నాయకుల మోసపూరిత హామీలను నమ్మితే ఆగమై పోతామని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాన్గుబావి తండాకి చెందిన నేనావత్ జాన్యానాయక్, నేనావత్ బీచ్యానాయక్, మాజీ వార్డు సభ్యుడు నేనావత్ హర్యానాయక్‌తోపాటు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉప సర్పంచ్ పాండునాయక్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి నాయకులు గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, హరిచంద్‌నాయక్, కమ్లీబీచ్యానాయక్, ఎంపీటీసీ ప్రియ, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్‌లు శారద, పాండునాయక్, వార్డు సభ్యులు శ్రీనునాయక్, భీమన్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు లలితచందర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పాండునాయక్, ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ అండ


బాలునాయక్‌కి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్, నవంబర్ 8: కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఏక్వాయిపల్లి ఉప సర్పంచ్ ముత్యాలు అన్నారు. ఇంద్రనగర్ తండాకి చెందిన నేనావత్ బాలునాయక్, ఈనెల 5న ఆమనగల్లులో నిర్వహించిన మంత్రి కేటీఆర్ సభకు బైక్‌పై వస్తుండంగా కిందపడి గాయపడ్డాడు. అతన్ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. భిక్షపతి, శ్రీశైలం, రమేశ్, శంకర్ ఉన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

కడ్తాల్, నవంబర్ 8: కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని మైసిగండి సర్పంచ్ తులసీరాం నాయక్, అన్మాస్‌పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మహేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని మైసిగండి, అన్మాస్‌పల్లి, పుల్లేర్‌బోడుతండాల్లో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్దాలను నమ్మితే నట్టేట మునిగిపోతారని వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనునాయక్, కుమార్‌గౌడ్, దేవూలానాయక్, పత్యానాయక్, రాజేశ్‌గౌడ్, గ్రామాధ్యక్షుడు రవి నాయక్, నాయకులు నర్సింహగౌడ్, కృష్ణయ్యయాదవ్, విష్ణు, రమేశ్, ప్రశాంత్, పరమేశ్, ప్రేమ్‌కుమార్, జంగయ్య, మైసయ్య, గోపాల్, విశాల్, ప్రవీణ్, రాజు, చందులాల్, గౌతమ్, బిక్కు, గోపి, రమేశ్, కృష్ణ, మురళి, శంకర్, రాజా, రామకృష్ణ, శేఖర్, రవి, సురేశ్, నారాయణ, శివ ఉన్నారు.


పుల్లేరుబోడు తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఐదో రోజు 6 నామినేషన్లు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 8: కల్వకుర్తిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం ఐదో రోజు ఆరు నామినేషన్‌లు అభ్యర్థుల నుంచి సమర్పించబడ్డాయి. శుక్రవారం నుంచి మంగళవారం వరకు అభ్యర్థుల నుంచి మొత్తం 12 నామినేషన్లు స్వీకరించినట్లు ఆర్‌వో పేర్కొన్నారు.